క్లుప్తంగా

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు 31 వరకు గడువు

నేరేడుచర్ల : ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు పొందేందుకు ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ నేరేడుచర్ల ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ బట్టు మధు, సహాయ కోఆర్డినేటర్ నాగండ్ల నర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి అడ్మిషన్ కోసం టీసీ, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రంతో పాటు పాస్ ఫొటో, ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం 10వ తరగతి మెమో, టీసీ, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్ ఫొటోను పాఠశాలలో అందజేయాలని తెలిపారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 9849707965, 9866974317ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

అత్యవసరంలో రక్తదానం


రక్తదానం చేస్తున్న అజయ్

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శైలజకు బి పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో జనచైతన్య ట్రస్ట్ సభ్యుల ద్వారా సమాచారం తెలుసుకున్న పాలకూరి అజయ్ గురువారం రక్తదానం చేశారు. దీంతో అతనిని పలువురు అభినందించారు. జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పి.సాయి, శివశంకర్, డి.రమేష్, కాశీవిశ్వనాథ్, జయంత్, సాయి, చంటి, గౌతమ్ పాల్గొన్నారు.

కళాకారుడి మృతి కళా రంగానికి తీరని లోటు

హుజూర్‌నగర్ : పాలకవీడు మండలానికి చెందిన రంగస్థల కళాకారుడు శివరాంనాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కళా రంగానికి తీరని లోటని కళాకారులు అన్నారు. శుక్రవారం శివరాంనాయక్ మృతదేహాన్ని పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కళాకారులు ధర్మారి, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని, బి.ప్రకాష్ బాబు, భద్రయ్యాచారి, మోహిన్, ఖాసీం, హనుమారెడ్డి, మోష, విజయ్‌కుమార్, రాజు, వెంకయ్య తదితరులు ఉన్నారు.

ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పోషణబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ : ఇటీవల కురిసిన వర్షానికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ కోరారు. శుక్రవారం మండలంలోని అంజలిపురంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సీపీఐ(ఎం)లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, మండల కమిటీ సభ్యులు ఖాసీం, కొప్పుల నాగమ్మ, శ్రీరాములు, శ్రీను, భిక్షం, వెంకన్న, భాగ్యమ్మ, బుచ్చయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

13 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారం


దరఖాస్తుదారుల నుంచి వివరాలు సేకరిస్తున్న అధికారులు

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా 13 దరఖాస్తులు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కత్తుల నాగేందర్, మున్సిపల్ కమిషనర్ యాకుబ్ పాషా, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ షరీఫ్, పురపాలక, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బస్టాండ్ ఇన్ గేట్, ఔట్ గేట్ నుంచి ఆటోలు బస్టాండ్‌లోకి రాకుండా కేవలం మధ్యగేటు గుండా మాత్రమే బస్టాండ్‌లోకి రావాలని సూచించారు. ట్రాఫిక్ వన్‌టౌన్, టూ టౌన్ సీఐలు కరుణాకర్, నాగార్జున, ఆర్టీసీ డిపో మేనేజర్ జి.రాంమోహన్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ డి.భారతీబాయి, అసిస్టెంట్ ఇంజనీర్ యాదగిరి, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబు, జానికిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవుల కోసం నేతల పడిగాపులు

- కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీపై మల్లగుల్లాలు
- 20 నెలలుగా ఖాళీగానే పాలకవర్గ పదవులు
- ఎస్సీ మహిళకు చైర్మన్ పదవి రిజర్వు


కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

కోదాడ : కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం కోదాడకు చెందిన నేతలు గడిచిన 20 నెలలుగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పది నెలలు మార్కెట్‌కు చైర్మన్ లేకుండానే గడిచిపోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్నా మార్కెట్ చైర్మన్ పదవిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ద్వితీయ శ్రేణి నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాలు ఎలాంటి పదవులు లేక ఇబ్బంది పడ్డామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా పదవులు లేక ఎదురు చూడాల్సి వస్తుందని అంటున్నారు. మార్కెట్ చైర్మన్, కమిటీ నియామకంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిల నిర్ణయాలను ఎదురించే వారు లేకున్నా, చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించడంతో పోటీ అంతగా లేకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని వారు వాపోతున్నారు.

పదవుల కోసం ప్రయత్నాలు..

కోదాడ నియోజకవర్గంలోని ఐదు మండలాలు కోదాడ వ్యవసాయ మార్కెట్ కిందకు వస్తాయి. ఎమ్మెల్యే తరువాత నియోజకవర్గ స్థాయిలో ప్రొటోకాల్ ఉన్న నామినేటెడ్ పదవి ఇది ఒక్కటే కావడం గమనించదగ్గ విషయం. ఆదాయ పరంగా కూడా ఈ మార్కెట్ జిల్లాలో మూడో స్థానంలో ఉన్నది. గతంలో ఓసీ మహిళకు కేటాయించిన ఈ పదవి ప్రస్తుతం ఎస్సీ మహిళకు కేటాయించారు. ఈ పదవి కోసం పట్టణానికి చెందిన ఎస్సీ నేతల సతీమణులతో పాటు నడిగూడెం మండలానికి చెందిన ఒక మాజీ మహిళా ప్రజాప్రతినిధి, ఇదే మండలం సిరిపురంనకు చెందిన ఓ మాజీ ప్రతినిధి తన భార్యకు పదవి కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పట్టణానికి చెందిన ఓ వైద్యుడి తల్లి కూడా పోటీ పడుతున్నట్లు తెలిసింది.

వైస్ చైర్మన్ బీసీలకు కేటాయించాలని డిమాండ్

చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో వైస్ చైర్మన్ పదవి బీసీ వర్గాలకు కేటాయించాలనే డిమాండ్ ఆ వర్గాల నుంచి వినిపిస్తోంది. బీసీలకు తగిన న్యాయం చేయాలని నామినేటెడ్ పదవుల్లో తమ వారికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చైర్మన్ కాకుండా వివిధ వర్గాలకు చెందిన మరో 13 మందికి అవకాశం ఉంటుంది. తాజాగా ప్రభుత్వం ఈ సంఖ్యను 18కి పెంచింది. కమిటీ పదవికాలం కూడా రెండు సంవత్సరాలకు పొడిగించింది. కమిటీలో 12 మంది రైతులు, ఇద్దరు లైసెన్స్ పొందిన వ్యాపారులు, స్థానిక పీఏసీఎస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, జిల్లా మార్కెట్ అధికారి, జిల్లా వ్యవసాయ లేదా మత్స్య లేదా పశుసంవర్ధక శాఖ అధికారి సభ్యులుగా ఉండనున్నారు.

ఆలయ అభివృద్ధికి పాటుపడాలి


ప్రమాణస్వీకారం చేస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు

హుజూర్‌నగర్‌రూరల్ : నూతన ధర్మకర్తల మండలి సభ్యులు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులు ఈఓలు ఎంపీ లక్ష్మణరావు, గుజ్జుల కొండారెడ్డి సమక్షంలో శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, టీటీడీ బోర్డు మాజీ మెంబర్


చైర్మన్ గురవయ్యను సన్మానిస్తున్న నాయకులు

సాముల రాంరెడ్డి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ధర్మకర్తలు తిపిరిశెట్టి గోపి, గంధం అంజయ్య, వేముల నర్సింహారావు, కృష్ణప్రసాద్, హన్మంతరావు, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలి


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంవీఐ జిలానీ

కోదాడరూరల్ : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని కోదాడ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కె.జిలానీ, పట్టణ సీఐ రాము అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, యూనిఫాం విధిగా ధరించాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రయాణికులను ఎక్కించుకొనే క్రమంలో ఆటోలను ఇష్టానుసారంగా రోడ్డు వెంట ఆపొద్దని తెలిపారు. సరదాకు ఆటోలను నడిపే వారిని గుర్తిస్తామని, విద్యార్థినులు, మహిళ ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులో, పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని తెలిపారు. అనంతరం పోలీస్ కళాజాత బృందం ఆటాపాటలతో అవగాహన కల్పించారు. సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐ వి.మల్లేష్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలి

మునగాల : మండలంలోని గ్రామ పంచాయతీల్లో అనుమతి లేని లేఅవుట్‌లలో ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంతో పాటు ఆకుపాముల గ్రామపంచాయతీ పరిధిలోని ప్లాట్లను పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ కార్యాలయానికి 1158 దరఖాస్తులు అందాయన్నారు. ఆయా గ్రామపంచాయతీల్లో గ్రామపంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ సిబ్బంది ప్రస్తుతం అనుమతి లేని లేఅవుట్ ప్లాట్లపై విచారణ నిర్వహిస్తున్నారని, విచారణ సమయంలో దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి తమ వద్దనున్న ఆధారాలు చూపించి రెగ్యులరైజేషన్ చేయించుకోవాలని కోరారు.


మునగాలలో అనుమతి లేని లేఅవుట్‌ను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి శిరీష

ఆమె వెంట ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఇరిగేషన్ ఏఈ వినయ్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, నాగరాజు ఉన్నారు.

రెండవ రోజూ విధుల బహిష్కరణ

హుజూర్‌నగర్ : న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడిన పోలీసులపై కేసులు నమోదు చేయాలని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడులను ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రెండవరోజూ హుజూర్‌నగర్‌లో న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని కోరారు. విధుల బహిష్కరణకు సహకరించాలని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, యాదగిరి, వీజీకేమూర్తి,


హుజూర్‌నగర్ : కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

పి.చంద్రయ్య, శ్రీను, వెంకటేష్, నాగరాజు, సత్యనారాయణ, ప్రశాంత్, నాగేశ్వరరావు, వీరు, నరసింహారావు, సాయిరాం, శంకర్, నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో బతుకమ్మ సందడి


నేరేడుచర్ల : న్యూఅరవింద డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

నేరేడుచర్ల : పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాల, న్యూ అరవింద డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి వాటిని తీసుకొచ్చి బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమాల్లో కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ యడవల్లి వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నాగప్రసాద్, లింగారెడ్డి, శ్రీనివాసాచారి, ప్రభాకర్, నగేష్, సతీష్, శ్రీధర్, రేణుక, కావ్య, శ్రీను, సైదిరెడ్డి, సిబ్బంది దుర్గ భవాని ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ


నడిగూడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

జూనియర్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగు రంగుల పూలతో బతుకమ్మలు తయారు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయనాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతు భరోసా అందించాలి

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా అందించాలని సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు ఆసరా పింఛన్లను వెంటనే అందజేయాలని కోరారు. మండలంలోని భీమ్లాతండాలో అక్టోబర్ 16, 17తేదీల్లో సీపీఎం మండల మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, నాగారపు పాండు, పల్లె


మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, సీనియర్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, రన్‌మియా, రాము, హరియానాయక్, తిరుపయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

శ్రీగాయత్రీ దేవి అవతారంలో దుర్గామాత


కోదాడ: నయానగర్‌లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


నేరేడుచర్లలో పూజలు చేస్తున్న భక్తులు


హుజూర్‌నగర్ : గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు


కోదాడ : నయానగర్‌లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

హుజూర్‌నగర్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీకనకదుర్గ దేవాలయంలో శుక్రవారం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజ చేశారు. పెండ్యాల శివన్నారాయణ మంజుల దంపతులు సమర్పించిన పూలచే పుష్పయాగం, ప్రత్యేక పూజలు, గుడిసేవ నిర్వహించారు. శ్రీఅన్నమయ్య భజన బృందం, శ్రీకనక దుర్గ సేవా సమాజం సభ్యులు భక్తిగీతాలు ఆలపించారు. ఆలయ అర్చకులు రంగభట్టా చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

కోదాడ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలో శుక్రవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నయానగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద భక్తులు


నేరేడుచర్ల (గరిడేపల్లి) : గరిడేపల్లిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భవాని మాలధారులు

కుంకుమ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నయానగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం కనకదుర్గ అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. శ్రీవిజయ దుర్గ ఆలయంలో ఆలయ పూజారీ మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. శివాలయంలో వేద పండితులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. నర్సయ్యగూడెం, ఆటోనగర్ తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాలకు పూజలు చేశారు.

నేరేడుచర్ల (గరిడేపల్లి) : గరిడేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం గాయత్రీ దేవిగా శ్రీకనకదుర్గమ్మను అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు కుంకుమార్చన చేశారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిలుకూరు : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో మండపాల్లో ప్రతిష్ఠించిన కనకదుర్గమ్మను రెండో రోజు శుక్రవారం గాయత్రీ దేవి అవతారంలో అలకరించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మునగాల : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజు దుర్గామాత గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయాలు, మండపాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీవెంకట కనకదుర్గ దేవాలయంలో అర్చకులు కందాళ ప్రశాంతచార్యులు ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆదేవిధంగా శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు.

కొనసాగుతున్న డిజిటల్ కార్డు సర్వే

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలోని 4వ వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కొనసాగుతోంది. ఐదు బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయి. శుక్రవారం వరకు 254 ఇళ్ల సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కత్తుల నాగేందర్, మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా, పురపాలక, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు అమరులకు నివాళి


వెలిదండలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

నేరేడుచర్ల (గరిడేపల్లి) : ఉత్తరప్రదేశ్‌లోని లిఖీంపూర్ ఖేరీ ఘటనలో అమరులైన రైతులకు గురువారం రాత్రి గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, పార్టీ గ్రామ కార్యదర్శి మేకల నాగేశ్వర్‌రావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, చెన్నగాని లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా కమిటీ సభ్యుడు గుండు నాగేశ్వర్‌రావు, వల్లపుదాసు సంతోష, సువర్ణ, రేణుక, చిన్న లక్ష్మి, నర్సమ్మ, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

మోతెలో ఏటీఎం లేక ఇబ్బందులు

మోతె : మండల కేంద్రంలో అత్యవసరంలో నగదు తీసుకోవడానికి ఏటీఎంలు లేక బ్యాంకుల ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్ల క్రితం బ్యాంక్‌ల ఖాతాదారుల సౌకర్యార్థం ఎస్‌బీఐ.. ఏటీఎం ఏర్పాటు చేసింది. కానీ ఏడాది క్రితం ఏటీఎంను అధికారులు తీసేశారు. దీంతో నగదు కోసం ఖాతాదారులు సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మండల కేంద్రానికి వచ్చే గ్రామీణ ప్రజలకు మండల కేంద్రంలో ఏటీఎం సౌకర్యం లేకపోవడంతో జిల్లా కేంద్రంలో ఏటీఎం కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తోంది. కొన్ని ప్రైవేటు మినీ బ్యాంకుల్లో నగదు తీసుకోవాలంటే రూ.1000 కి రూ.20 నుంచి రూ.50 లు అదనంగా వసూలు చేస్తున్నారని వారు చెబుతున్నారు. ఇక కొందరు నిరక్షరాస్యుల అకౌంట్లలో మినీ బ్యాంక్‌ల నిర్వాహకులు ఎంత డబ్బులు తీస్తున్నారో కూడా తెలవక అయోమయంగా తయారైందని అంటున్నారు. సంబంధిత బ్యాంకుల అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఏటీఎంలు పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కుల నిర్మూలనే కేవీపీఎస్ లక్ష్యం

నేరేడుచర్ల: సమానత్వం, కుల నిర్మూలనే కేవీపీఎస్ ప్రధాన లక్ష్యం అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని ఆరిబండి భవనం వద్ద కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఏర్పడిందని, నాటి నుంచి నేటి వరకు కుల నిర్మూలన, దళితులు ఎదుర్కొంటున్న అసమానతలు, దాడులు, దౌర్జన్యాలపై నిరంతరం పోరాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, తిరుపతయ్య, సూదులు,


నేరేడుచర్లలో కేవీపీఎస్ ఆవిర్భావం దినోత్సవం నిర్వహిస్తున్న నాయకులు

నీలా రామ్మూర్తి, జానకిరాములు, శ్రీను, రాము, ఏసు తదితరులున్నారు.

ఉద్యమాల్లో న్యాయవాదుల పాత్ర కీలకం

భానుపురి : భారత స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ విముక్తి వరకు ప్రజాస్వామిక ఉద్యమాల్లో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ లీగల్ సెల్ జిల్లా కమిటీ నిర్మాణ సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులు సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తులు అని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాల కాలంలో కనీస ప్రజాస్వామిక విలువలు లేకుండా కేసీఆర్ అణచివేత పాలన కొనసాగించాడని తెలిపారు. అనంతరం లీగల్ సెల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంచం చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శిగా షేక్ నాగుల్ పాషా, ఉపాధ్యక్షులుగా ధరావత్ వీరేష్ నాయక్, బొజ్జ అనిల్, భాషబోయిన వేణురాజు, సహాయ కార్యదర్శులుగా మంగు నాయక్, సుధాకర్ గౌడ్, సతీష్‌యాదవ్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, శ్రీనివాస్, బచ్చలకూరి గోపి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, లీగల్ సెల్ నాయకులు వీరేష్ నాయక్, బొజ్జ అనిల్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కుంట్ల ధర్మార్జున్

కోరం లేక మహాజన సభ వాయిదా

నడిగూడెం : మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించాల్సిన నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ కోరం లేక వాయిదా పడింది. సంఘం పరిధిలో మొత్తం 4400 మంది రైతులు సభ్యులుండగా సభకు 10 శాతం అంటే 400 మంది సభ్యులు హాజరు కావాలి. కానీ కేవం 55 మంది మాత్రమే హాజరుకావడంతో సీఈఓ కిరణ్ కుమార్‌రెడ్డి సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో మహాజన సభ తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

పీఏసీఎస్ ఎదుట రైతుల నిరసన

సభ వాయిదాతో అక్కడ ఉన్న పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్మన్ కొల్లు రామారావు సభ నుంచి బయటకు వెళ్తుండగా ఆయనను అడ్డుకున్నారు. సభ గురించి అప్పటికప్పుడు, కొన్ని గ్రామాలకు మాత్రమే సమాచారం ఇస్తే ఎలా అని, వారం రోజుల ముందు సమాచారం ఇస్తే రైతులు హాజరయ్యేవారని అన్నారు. అనంతరం రైతులు రైతు వేదిక నుంచి సహకార సంఘం కార్యాలయం వద్దకు వెళ్లి


నడిగూడెం పీఏసీఎస్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ.. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులకు ఎరువులను సకాలంలో పంపిణీ చేయడం లేదని, నిర్లక్ష్యం వహించిన పాలకవర్గం రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. కార్యక్రమంలో వల్లాపురం డైరెక్టర్ వట్టికూటి వెంకన్న, మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, బృందావనపురం రైతులు పుట్టా వీరబాబు, దుస్సా వెంకటేశ్వర్లు, చిట్టయ్య, పుట్టా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంత్రి ఉత్తమ్‌కు పరామర్శ



పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మునగాల కాంగ్రెస్ నాయకులు

మునగాల : మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. గురువారం మునగాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో మంత్రిని పరామర్శించారు. పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాలే సామియేలు, పనస విజయ్, కొంపెల్లి వీరబాబు, గన్నా నరసింహారావు, దొంగరి అప్పారావు, కుదుముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్స్ సహకారంతో వాటర్ ప్లాంటు ఏర్పాటు

మఠంపల్లి : మండలంలోని గుండ్లపల్లిలో సాగర్ సిమెంట్స్ పరిశ్రమ సహకారంతో రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును గురువారం పరిశ్రమ ప్రతినిధి తూడి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎస్ఆర్ నిధులతో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసినట్లు వెంకటరెడ్డి తెలిపారు. పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పరిశ్రమ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ గుండా వెంకటరమణ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థికి అభినందన



రషీద్‌ను అభినందిస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్, తదితరులు


కోదాడరూరల్ : మిర్యాలగూడలో గత నెల 29న జరిగిన 22వ జాతీయ ఓపెన్ కరాటే, కుంగ్ఫూ పోటీల్లో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్‌కె.రషీద్ అండర్– 15 విభాగంలో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించాడు. గురువారం స్థానిక పాఠశాలలో సోషల్ యాక్టివిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ ఎండీ.సలీంషరీఫ్.. రషీద్‌ను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మునీర్, మాస్టర్ సైదులు, లంకెల నిరంజన్‌రెడ్డి, మీరా, ఖాజామియా తదితరులు ఉన్నారు.

చింతలపాలెం ఎస్‌ఐగా నర్రా అంతిరెడ్డి



హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం ఎస్‌ఐగా నర్రా అంతిరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్‌ఐగా ఉన్న సైదిరెడ్డిని నల్లగొండ వీఆర్‌కు బదిలీ చేశారు. నల్లగొండ సీసీఎస్‌లో పని చేస్తున్న అంతిరెడ్డిని చింతలపాలెం ఎస్‌ఐగా బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

కనకదుర్గమ్మ ఆలయానికి వెండి వస్తువులు బహూకరణ



వెండి ఉత్తరిణి, తీర్థపుగిన్నె అందజేస్తున్న కరుణాకర్‌రెడ్డి

మఠంపల్లి : దేవీ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయానికి ఆలయ వ్యవస్థాపకురాలు మన్నెం ఆదెమ్మ అనువంశిక వారసుడు మన్నెం కరుణాకర్‌రెడ్డి– ఉమారాణి దంపతులు రూ.54 వేల 500లు విలువ గల వెండి ఉత్తరిణి, తీర్థపుగిన్నెను గురువారం ఆలయ అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తిశాస్త్రికి అందజేశారు. మాజీ సర్పంచ్ కొండేటి సుధాకర్ రెడ్డి, మన్నెం నర్సిరెడ్డి, కాసాని ఎల్లయ్య, రామచంద్రయ్య, సైదులు తదితరులున్నారు.

నేడు మహాజన సభ

నడిగూడెం : మండల కేంద్రంలోని రైతు వేదికలో నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆ సంఘం చైర్మన్ కొల్లు రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రామాపురం, ఎకలాస్ఖానోపేట, త్రిపురవరం, పాలారం, చనుపల్లి గ్రామాల రైతులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బంగారు పుస్తెలతాడు బహూకరణ

పెన్‌పహాడ్ : లింగాల గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి గ్రామానికి చెందిన నూకల వెంకటేశ్వర్లు–పుష్పావతి దంపతులు గురువారం రూ. లక్ష విలువ చేసే పుస్తెల తాడును బహూకరించారు. పురోహితుడు సత్యనారాయణ శర్మ పాల్గొన్నారు.

వానొస్తే వీధులు బురదమయం

- ఖాళీ స్థలాలు, రోడ్ల వెంట నిలుస్తున్న వర్షపు నీరు
- దోమల వ్యాప్తి, దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు

మోతె : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్ల వెంట, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలుస్తోంది. వీధులు బురదమయం అవుతున్నాయి. నిలిచిన మురుగు నీటితో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.

కుంటను తలపిస్తున్న 'డబుల్'కాలనీ..

ఇటీవల కురుస్తున్న వర్షానికి మండల కేంద్రంలో మణికంఠ హోటల్ ఎదురుగా ఉన్న రోడ్డు వెంట వర్షపు నీరు నిలిచింది. అప్పన్నగూడెం గ్రామంలో గల డబుల్ బెడ్రూం కాలనీలో డ్రెయినేజీలు లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు నిలిచి కుంటను తలపిస్తోంది. దీంతో దోమలు, ఈగలు వ్యాప్తి చెందాయి. దుర్వాసన వెదజల్లుతోందని ప్రజలు అంటున్నారు. రావిపహాడ్ గ్రామంలో బస్టాండ్ ప్రాంతం చివరి వీధి వర్షపు నీటితో బురదమయమైంది. కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా మారింది. ఉర్లుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి పెట్రోల్ బంకు వరకు గుంతలు పడ్డ రోడ్డుపై మురుగు నీరు చేరి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గ్రామాల్లో వీధుల వెంట, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టి సారించాలని వేడుకుంటున్నారు.



రావిపహాడ్‌లో బురదమయంగా వీధి



అప్పన్నగూడెంలో డబుల్ బెడ్రూం కాలనీలో ఇలా..



మోతెలో రోడ్డు వెంట నిలిచిన మురుగు

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి



హుజూర్‌నగర్ : విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు న్యాయవాది ఎమ్ఏ ఖలీల్ పట్ల మాదన్నపేట పోలీసులు దురుసుగా ప్రవర్తించి అతనిపై భౌతిక దాడికి పాల్పడడాన్ని ఖండిస్తూ గురువారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. హుజూర్‌నగర్ అదనపు జిల్లా ఇన్‌చార్జ్ జడ్జి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు తమ విధుల బహిష్కరణకు సహకరించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, జక్కుల నాగేశ్వరరావు, యాదగిరి, వీజీకే మూర్తి, ప్రదీప్తి, సురేష్, పి.శ్రీనివాసరావు, అంజయ్య, రామలక్ష్మారెడ్డి, ప్రశాంత్, గోపినాథ్, రమణారెడ్డి, పి.చంద్రయ్య, సైదా హుస్సేన్, నాగార్జున, వెంకటేష్, శ్రీను నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

కోదాడరూరల్ : దేశం, రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని, దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గత నెల 29న హైదరాబాద్‌లోని సివిల్ కోర్టులో న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా గురువారం కోదాడ పట్టణంలోని కోర్టులో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు గట్ల నరసింహారావు, తమ్మినేని హనుమంతరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, పాలేటి నాగేశ్వరరావు, రంజాన్‌భాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

పూలను పూజించే పండుగ బతుకమ్మ



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, వైద్య సిబ్బంది

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రకృతిని, పూలను దేవతలుగా పూజించే పండుగా బతుకమ్మ అని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. గురువారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కళ్యాణి, శ్రీప్రియ, ఆరీఫ్, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



యసంతాపురంలో సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత

అనంతగిరి : మండలంలోని యసంతాపురంలో కొనసాగుతున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేలో వివరాలను ఏ విధంగా పొందుపర్చాలనే అంశంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె వెంట మండల తహసీల్దార్ కె.హిమబిందు, కార్యదర్శి శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీఓ

హుజూర్‌నగర్ : కుటుంబ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీలోని 4వ వార్డులో కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వేను ప్రారంభించి మాట్లాడారు. సర్వేను తప్పులు లేకుండా నూరు శాతం పూర్తి చేయాలని చెప్పారు. పురపాలక, రెవెన్యూ సిబ్బందిని ఐదు బృందాలుగా నియమించి సర్వే చేయిస్తున్నట్లు తెలిపారు. సర్వేకు వచ్చిన సిబ్బందికి సమగ్ర సమాచారం అందించి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, తహసీల్దార్ నాగేందర్, మున్సిపల్ కమిషనర్ యాకుబ్‌పాషా, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ కార్డు రూప కల్పనకు సర్వే

పాలకవీడు : కుటుంబ డిజిటల్ కార్డు రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం రావిపహాడ్ గ్రామంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రావిపహాడ్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి, మండల ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీఓ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : కుటుంబ డిజిటల్ కార్డు సర్వేలో వివరాలు నమోదు చేస్తున్న అధికారులు



పాలకవీడు : రావిపహాడ్‌లో వివరాలు సేకరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, సిబ్బంది

కేంద్రం హామీలు అమలు చేయాలి

కోదాడరూరల్ : ఢిల్లీ రైతు ఉద్యమంలో అమర వీరుల సాక్షిగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ దొడ్డా వెంకటయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్తా కిసాన్ మోర్చా పిలుపు మేరకు గురువారం కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అమరులైన రైతులకు వామపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్ష సంఘాల నాయకులు మేకల శ్రీను, వి.నరసింహారావు, ముత్యాలు, ఉదయగిరి, బొల్లు ప్రసాద్, కామళ్ల రవి, దాసరి శ్రీను, గోపి, నరేష్, చరణ్, శ్రీను ఉన్నారు.

కొవ్వొత్తులతో నివాళి

హుజూర్‌నగర్ : నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతూ లఖీంపూర్ ఖేరీ ఘటనలో అమరులైన రైతులకు గురువారం పట్టణంలో నాయకులు వెలుగుతున్న కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొప్పోజు సూర్యనారాయణ, నాయకులు పల్లె వెంకట్‌రెడ్డి, కంబాల శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, వట్టేపు సైదులు, జడ శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, ఎల్లావుల రమేష్, జెట్టి ప్రసాద్, వెంకయ్య, వెంకన్న, శ్రీనివాస్, గాంధీ, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : రైతు అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆలయానికి మైక్‌సెట్ అందజేత



మైక్ సెట్ అందజేస్తున్న యరగాని నాగరాజు

హుజూర్‌నగర్‌రూరల్ : శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామంలో గల కనకదుర్గమ్మ ఆలయానికి గురువారం రూ. 20 వేల విలువ గల మైక్ సెట్‌ను అదే గ్రామానికి చెందిన యరగాని చిన్న నాగరాజు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న నాగారపు పాండు

హుజూర్‌నగర్‌రూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి హుస్సేన్, శ్రీరామ్, వెంకటచంద్ర, శ్రీను, శేషగిరిరావు, శశికళ, వెంకటేశ్వరావు, సురేష్, గోపాలపావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి రెండో పీఆర్సీ వర్తింపజేయాలి

నేరేడుచర్ల (గరిడేపల్లి) : గ్రామ పంచాయతీ సిబ్బందికి రెండవ పీఆర్‌సీ వర్తింపజేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు. గురువారం గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో జరిగిన గ్రామ పంచాయతీ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్మికుల ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ. 10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గోపగాని సత్యనారాయణరాజు, బాలకృష్ణ, నాగరాజు, నవీన్, మహేష్, వీరబాబు, వెంకటేశ్వర్లు, వీరస్వామి, వెంకన్న తదితరులు ఉన్నారు.

రైతులను మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

నడిగూడెం : రైతులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా వాహనాల నిలిపివేత



మునగాల సివిల్ ఆసుపత్రి ఎదురుగా హైవేపై నిలిపిఉంచిన వాహనాలు

మునగాల : విజయవాడ– హైదరాబాద్ జాతీయ రహదారిపై పలు ప్రాంతాల్లో వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మునగాల మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రి ఎదురుగా తెల్లవారుజామున ఎక్కువగా డ్రైవర్లు వాహనాలను నిలిపి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ చౌరస్తాలో హైవేపై స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయడంతో నిలిపి ఉన్న వాహనాలతో ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయమై స్థానిక పోలీసులు పరిశీలించి ఈ ప్రాంతంలో వాహనాలు నిలపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



నేరేడుచర్ల (గరిడేపల్లి) : గరిడేపల్లిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



నేరేడుచర్ల : 5వ వార్డు నర్సయ్యగూడెంలో భవానీమాత విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కోదాడరూరల్ : శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం కోదాడ మండలంలోని ఎర్రవరంలో కాకతీయ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహానికి పలువురు దంపతులు, భక్తులు పూజలు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, భాషబోయిన భాస్కర్‌రావు, జువ్వాజి నాగేశ్వరరావు, నలజాల రామారావు, సత్యం, నాగేంద్ర, సైదులు, గోవర్ధన్‌రావు, బాబురావు తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో శ్రీకనకదుర్గ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా భక్తులు పూజలు చేశారు. పూజారి రంగభట్టాచార్యులు, శ్రీకనకదుర్గ సేవ సమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్జీఓ కాలనీలో..

3వ వార్డు ఎన్జీఓ కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి విగ్రహం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, శరణ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వార్డుల ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు

నేరేడుచర్ల (గరిడేపల్లి) : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మవారు గురువారం బాలా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

నేరేడుచర్ల : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని విజయదుర్గ ఆలయంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మొలుగు శ్రీనివాసచార్యులు అమ్మవారికి ప్రాణప్రతిష్ఠ చేయగా, ఎస్‌ఐ రవీందర్ నాయక్ ఉత్సవాలను ప్రారంభించారు. అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో దుర్గామాత బాల త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చింది. అమ్మవారికి ఉగ్రదండి శివప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. 5వ వార్డు నర్సయ్యగూడెంలో నవరాత్రి వేడుకలను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వర్‌రావు, కొణతం చిన వెంకట్‌రెడ్డి, రాచకొండ రాంమోహన్‌రావు, నాగండ్ల శ్రీధర్, మాధవరెడ్డి, గణేష్, సూర్యనారాయణరెడ్డి, సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

మునగాల : మండలంలో శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం మండల కేంద్రంలోని శ్రీవెంకట కనకదుర్గ దేవాలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారిని గురువారం మొదటిరోజు బాలా త్రిపుర సుందరిదేవీగా అలంకరించి పూజలు చేశారు. శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. గ్రామపెద్దలు నల్లపాటి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ తూముల వీరస్వామి, శివసేన యూత్ సభ్యులు గంధం చంద్రశేఖర్, తన్నీరు జనార్దన్, సిద్ధం పవన్, మీసేవ శర్మ పాల్గొన్నారు.



కోదాడరూరల్ : ఎర్రవరంలో పూజలో పాల్గొన్న నాయకులు, భక్తులు



హుజూర్‌నగర్ : కనకదుర్గమ్మను ఊరేగింపుగా మండపానికి తీసుకెళ్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : పూజలు చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి దంపతులు



నేరేడుచర్ల : జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లిలో గల వేద పాఠశాల, మండల కేంద్రంలో గల కనకదుర్గ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారు బాలా త్రిపుర సుందరీదేవి అలంకారంలో పూజలందుకున్నారు. అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తిశాస్త్రి, వేద పాఠశాల ప్రిన్సిపాల్ ఫణిశర్మ ఘనపాటి, విద్యార్థులు పాల్గొన్నారు.

46 కనకదుర్గమ్మ విగ్రహాల ప్రతిష్ఠ

చిలుకూరు : మండలంలో గురువారం కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. మండల వ్యాప్తంగా 46 కనకదుర్గమ్మ విగ్రహాలను ఏర్పాటు చేశారు.

ఉత్సవానికి రూ.50 వేలు అందజేత

నడిగూడెం : మండల వ్యాప్తంగా గురువారం దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నారాయణపురంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు అదే గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అట్టూరి సత్యనారాయణరెడ్డి రూ.50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామపెద్దలు అభినందించారు.



నడిగూడెం : నారాయణపురంలో అమ్మవారికి పూజలు చేస్తున్న బాలికలు



మునగాల : రేపాలలోని గౌడబజార్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు



మఠంపల్లి : మట్టపల్లి వేదపాఠశాలలో వేదపారాయణం చేస్తున్న విద్యార్థులు



చిలుకూరు : నారాయణపురంలో కనకదుర్గమ్మకు పూజలు చేస్తున్న భక్తులు